
# ప్రహేళిక

**ఆదిత్య**



ప్రద్యుమ్నకు చాలా చికాగ్గా ఉంది. రోడ్డు మీద నడుస్తున్నాడే గాని మనసు మనసులో లేదు. రోడ్డు మీద వాహనాల రొద అతని చెవులకు సోకట్లేదు. రోడ్డు దిగి ఇసుకలో కొంత దూరం నడిచి వెళ్ళి ఓ పక్కన ఇసుకలో కూలబడ్డాడు ప్రద్యుమ్న. సముద్రంలో అలల్లాగే అతని ఆలోచనలు సుడి తిరుగుతున్నాయి.

టీ.వీ. ప్రొడ్యూసర్ రూప్ కపూర్ మాటలు చెవిలో గింగిర్లు తిరుగుతున్నాయి.

## నేరము శిక్ష

''చేతిలో పెన్ను కాగితం ఉంది కదా అని నీకు తోచింది రాసేస్తే సరిపోతుందనుకున్నావా? పైగా బ్యాంకు దోపిడి కథ రాసుకొచ్చావు. అదేం పిల్లలాట అనుకుంటున్నావా? బొమ్మ తుపాకులు చూపించి దోచుకోవడం తమాషా అనుకుంటున్నావా? హైటెక్ సెక్యూరిటీ ఉంటుంది, కోట్లు కొల్లగొట్టడం అంత సులువు కాదు. ఇంకెపుడు ఇలాంటి చెత్త కథలు రాసుకు రాకు'' అంటూ కాగితాలు తన ముఖాన విసిరికొట్టాడు రూప్ కపూర్.

నిజానికి వాడికి తను రాసిన కథలవల్లే ప్రొడ్యూసర్‌గా పేరొచ్చింది, లక్షలార్జించాడు. తనకిచ్చే రెమ్యునరేషన్ వేలల్లోనే ఉంది. అయినా నిరాశ పడకుండా ఆత్మ సంతృప్తి కోసం కథలు రాసి, ఇస్తూనే వున్నాడు. అలాంటిది ఈ రోజు తన కథను నిర్దాక్షిణ్యంగా విసిరికొట్టాడు.

వాడికి బుద్ధి చెప్పాలి..అలా సీరియస్‌గా ఆలోచిస్తున్న సమయంలో సెల్ మోగింది. అసహనంగా సెల్ ఆన్ చేసి ''హల్లో..'' అన్నాడు. అవతలి వైపు నుంచి జల తరంగిణి మోగినట్టుగా,

సితార మీటినట్లుగా తియ్యని కంఠస్వరం విని పించింది.

''హాయ్! పద్దూ.. ఎక్కడున్నావు?'' ఆ మాట వినగానే అంత వరకు పడిన టెన్షన్ ఒక్కసారిగా ఎగిరిపోయింది. ఆ కంఠస్వరం ప్రవల్లికది, తరచూ తనకు ఫోన్ చేసే తన అభిమాని ఆమె. అభిమాని అనడం కంటే ఓ మంచి స్నేహితురాలు అనాలి. అందుకే వెంటనే తన మూడ్ మార్చుకుని ''హాయ్, ప్రవల్లికా..'' అంటూ పలకరించాడు.

''ఏమిటీ నీ స్వరం నీరసంగా వినిపిస్తోంది, ఎనీ ప్రాబ్లమ్?'' అడిగింది ప్రవల్లిక.

''అది..అది..'' అంటూ నసిగాడు.

''ఏయ్ పద్దూ! ఏవిటా నసుగుడు, ఏదైనా ప్రాబ్లం ఉంటే నాకు చెప్పు, పూర్తిగా తీర్చలేక పోయినా.. నాకు తోచిన సలహా చెప్పగలను'' ఆ మాటలు మంత్రంలా పనిచేశాయి.

ప్రద్యుమ్న ''సరే'' అంటూ తనకు,రూప్ కపూర్ లకు మధ్య జరిగిన వాగ్వివాదం తెలియజేశాడు.

అతను చెప్పినదంతా శ్రద్ధగా విన్న ప్రవల్లిక ''ఓహ్.. ఈ మాత్రం దానికి అంతలా నర్వస్ అయి పోవాలా? దానికో ఉపాయం చెబుతా విను'' అంటూ ప్రద్యుమ్న ఏం చేయాలో వివరించింది. ఆమె చెప్పిందంతా విన్న ప్రద్యుమ్న ''ఇందులో రిస్క్ లేదంటావా..?''

''పద్దూ రిస్క్ అంటూ కూర్చుంటే జీవితంలో ఎప్పటికీ పైకి రాలేవు''

ఆ మాటలు చురుక్కుమనేలా తగిలాయి. వెంటనే ''ఓ.కే. అలాగే.. కాని నీ దర్శనం ఎప్పుడూ?'' ఆదుర్దాగా అడిగాడు ప్రద్యుమ్న.

''ఏమంత తొందర..? ఇంతకాలం ఎదురు చూశావు. ఇంకొంత కాలం ఎదురుచూడలేవా?'' ఊరిస్తూ చెప్పింది ప్రవల్లిక.

''అలాగే'' అంటూ ఫోన్ కట్ చేశాడు. ఎప్పుడూ ఫోన్‌లో పలకరించడమే, ప్రత్యక్షంగా ఏనాడూ కనిపించని ప్రవల్లికను తలచుకుంటూ పడుకున్నాడు ప్రద్యుమ్న.

* * *

రూప్ కపూర్ సిటీ బ్యాంక్‌లో ఎదురుచూస్తు న్నాడు. ప్రద్యుమ్న ఫోన్ చేసి అతని కళ్ళముందే కథలో రాసినట్లు బ్యాంకు దోపిడిచేస్తాను చూడ్డానికి రమ్మన్నాడు.

సరిగ్గా ఒంటి గంటకు ప్రద్యుమ్న బ్యాంకులోకి చేరుకున్నాడు. వస్తూనే నేరుగా మేనేజర్ రూమ్ లోకి వెళ్ళాడు. క్యాబిన్‌కు ఉన్న అద్దాల్లో నుంచి వాళ్ళిద్దరూ స్పష్టంగా కనిపిస్తున్నారు రూప్‌కపూర్‌కు.

మేనేజర్ ఏదో ఫోన్ రిసీవ్ చేసుకున్నాడు. ఇంతలో అతని మొహంలో ఆందోళన కనిపించింది. అతని ఎదురుగా ఉన్న ప్రద్యుమ్నకు ఏదో చెప్ప గానే, ప్రద్యుమ్న మేనేజర్ టేబుల్‌పై ఉన్న ఫోన్ చేతిలోకి తీసుకుని ఎవరికో ఫోన్ చేశాడు.

అయిదు నిమిషాల్లో బాంబు స్క్వాడ్ జీపు అక్కడకు ప్రవేశించింది. వాళ్లను చూస్తునే అక్కడ జనం భయంతో కకావికలమై అటు ఇటూ పరుగులు తీయసాగారు. బాంబుస్క్వాడ్, బ్యాంకులో ఉన్న వాళ్ళందరినీ బయటకు వెళ్లమన్నారు. అందరితో పాటు రూప్‌కపూర్ కూడా బయటికెళ్ళి నిల్చున్నాడు.

పదిహేను నిమిషాల వరకు అక్కడంతా టెన్షన్.. కాసేపటికి ఓ మెటల్‌బాక్స్‌తో బయటకొచ్చారు బాంబు స్క్వాడ్. వెంటనే తాము తెచ్చిన వ్యాన్ లోనే వెళ్లిపోయారు. అక్కడున్న వాళ్ళందరూ బాంబు డిఫ్యూజ్ అయినందుకు ''హమ్మయ్య..'' అనుకుంటూ తేలిగ్గా నిట్టుర్చారు.

కాని మేనేజర్ మధుకర్ మాత్రం మరో బాంబు లాంటి వార్త పేల్చాడు. హెడ్డాఫీసుకు ట్రాన్స్‌ఫర్ చేస్తున్న పదికోట్ల రూపాయల రొక్కం కనిపించట్లే దని, దోపిడీ జరిగిందని. అక్కడే వున్న ప్రద్యుమ్న పిడికిలి బిగించి బొటనవేలు పైకెత్తి కొద్ది దూరంలో నిల్చుని ఉన్న రూప్‌కపూర్ వైపు చూస్తూ చిన్నగా నవ్వాడు.

విషయం అంతా అర్థమైపోయింది రూప్‌కపూర్‌కు. అంటే ఈ నాటకానికి సూత్రధారి ప్రద్యుమ్న అన్న విషయం తేటతెల్లమైంది. కొద్ది క్షణాల్లో ఈ వార్త ముంబై నగరమంతా గుప్పుమంది. కొద్ది నిమి షాల్లో పోలీస్ వ్యాన్ అక్కడకు చేరింది.

ఎస్. ఐ. కాశ్యప్ ముందుగా మేనేజర్ మధుకర్‌ను కలిసి జరిగిన సంఘటన గురించి అడిగాడు.

''సార్ ప్రతిరోజు ఉదయం మా బ్రాంచిలో డబ్బునంతా మధ్యాహ్నం ఒంటిగంట వేళకు హెడ్డా ఫీసుకు షిఫ్ట్ చేస్తాం. డబ్బునంతా బాక్సులో ఉంచి వ్యాన్ కోసం ఎదురుచూస్తున్నాం. సరిగ్గా అప్పుడే మా బ్యాంకులో బాంబు పెట్టారని ఫోన్ రావడం, వెంటనే బాంబుస్క్వాడ్ వాళ్ళు వచ్చి వెళ్ళడం హడావిడిగా జరిగిపోయాయి. ఈ హడావిడిలో డబ్బు ఉంచిన బాక్సు సంగతి మరిచిపోయాం. అదీ జరిగిన సంగతి..'' అంటూ చెప్పడం ముగించాడు మధుకర్.

''అంటే ఆ బాంబుస్క్వాడ్ మనుషులే ఈ పని చేసుంటారా..?'' తిరిగి ప్రశ్నించాడు ఎస్.ఐ. కాశ్యప్.

''ఖచ్చితంగా వాళ్ళే ఈ పని చేసుంటారు. ఎందుకంటే, ఆ సమయంలో నన్ను కూడా కాసేపు బయట నిల్చోబెట్టారు..''

''అసలు బ్యాంకులో బాంబు ఉందని ఫోన్ చేసిందెవరు? ఆ వెంటనే బాంబు స్క్వాడ్‌కు ఫోన్ చేసిందెవరు?'' వాళ్ళిద్దరి సంభాషణ అలా జరుగు తుంటే ప్రద్యుమ్న అక్కడకు చేరుకున్నాడు. తనను తాను పరిచయం చేసుకుని..

''సార్ మీరు కంగారుపడాల్సిన పనేం లేదు, మీ డబ్బు క్షేమంగా ఉంది..'' అనేసరికి ఎస్.ఐ. కాశ్యప్, ''మీరేం మాట్లాడుతున్నారో అర్థం అయ్యేలా చెప్పండి..'' అని అడిగాడు.

ప్రద్యుమ్న తనకు, ప్రొడ్యూసర్ రూప్ కపూర్‌ల మధ్య జరిగింది వివరించి తన కథలో బ్యాంక్ దోపిడీ ఎలా చేయొచ్చో ప్రాక్టికల్‌గా చూపించానని, ఆ బాంబు స్క్వాడ్ మనుషులు తను ఏర్పాటు చేసిన వాళ్ళేనని, ఆ వ్యాన్ కొద్దిదూరంలోనే ఉన్న స్కూల్ గ్రౌండ్ ఆవరణలో క్షేమంగా ఉందని చెప్పి. వాళ్ళను వెంటబెట్టుకుని స్కూల్ గ్రౌండ్‌కు బయలు దేరారు. కొద్ది దూరంలో వ్యాన్ కనిపించింది కాని..

* * *

వ్యాన్‌లోని వాళ్ళందరూ తాడుతో కట్టి వేయబడి వున్నారు. వాళ్ళదగ్గరుండాల్సిన క్యాష్ బాక్స్ లేదు.

ప్రద్యుమ్నని చూస్తునే డ్రైవర్ గోపినాథ్, ''సార్ మీరు చెప్పినట్టే ఇక్కడకొచ్చి ఈ చెట్టు కింద నిల్చున్నాం. అయిదు నిమిషాలకే ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు మాపై దాడిచేసి మమ్మల్ని కట్టి పడేసి క్యాష్ బాక్సు దోచుకెళ్లారు..''

ఆ మాటలు వింటూనే ప్రద్యుమ్నకు కాళ్ళకింద నేల రెండుగా చీలి అందులో కూరుకుపోతున్నట్టుగా అనిపించింది.

''మిస్టర్ ప్రద్యుమ్న! నువ్వు చేసిన తెలివి తక్కువ పనికి ఫలితం చూశావా? పదికోట్ల ప్రజా ధనం దొంగల పాలయింది. ఈ వ్యవహారం తేలే వరకు నిన్ను అరెస్ట్ చేయక తప్పదు'' అంటూ ప్రద్యుమ్నను అరెస్ట్ చేశాడు ఎస్. ఐ.

''నీ ప్లాన్ ప్రకారం మేనేజర్ మధుకర్‌కు బ్యాంకులో బాంబు ఉంచారని ఫోన్ చేసిందెవరు?''

''ప్రవల్లిక..'' వెంటనే చెప్పాడు ప్రద్యుమ్న

''అంటే ఈ పథకం గురించి తెలిసిన వ్యక్తులు ఇద్దరన్న మాట ఒకటి నువ్వు, రెండు ప్రవల్లిక..'' ఎస్. ఐ. మాట పూర్తికాకుండానే ''ముగ్గురు సార్.. మూడో వ్యక్తి రూప్‌కపూర్ కూడా..''

''ఓ.కే. అసలీ ప్రవల్లిక ఎవరూ..నీ గర్ల్ ఫ్రెండా..?''

''అలాంటిదేమీ లేదు సార్! మా ఇద్దరికీ అసలు ముఖ పరిచయమే లేదు. కేవలం తను ఫోన్‌లోనే పలకరిస్తుంది.. ఆమె నా అభిమాని''

''ఆమె అడ్రస్..ఫోన్ నెంబర్..'' తన సెల్ కాల్ రిజిష్టర్‌లో ప్రవల్లిక ఫోన్ నంబర్ చెప్పాడు. దాన్ని ట్రేస్ చేస్తే అది ఓ పబ్లిక్ బూత్ నెంబర్.

''అయితే నీ అభిమానిని నువ్వెన్నడూ ప్రత్య క్షంగా చూడలేదన్న మాట. కాని ఆమె సలహాలు, సంప్రదింపులు నువ్వు ఆచరణలో పెడతావు''

''అలా అని కాదు..కాని ఈ సారే ఎందుకో నన్ను నేను ప్రూవ్ చేసుకోవాలనిపించింది. ప్రవల్లిక సలహా కూడా అందుకు దోహదం చేసింది''

''ఈ ప్రహసనం ఏదో పూర్తయ్యేదాకా నువ్వి క్కడే మా కస్టడీలో ఉండాలి''అని, ఈ కేసు పరిశో ధన కోసం నడుం బిగించాడు ఎస్. ఐ. కాశ్యప్.

* * *

ముందుగా బాంబు స్క్వాడ్ ముసుగులో బ్యాంకుకు చేరిన వాళ్ళను విచారించసాగాడు. వాళ్ళ యూనిఫాంలు ఓ సినిమా కంపెనీలో అద్దెకు తీసుకున్నట్లు తెలియజేశారు.

వాళ్ళు ముగ్గురు సభ్యులు. అయితే అందులో ఓ స్త్రీ కూడా ఉన్నట్టు తేలింది. వ్యాన్‌లో కూర్చోగానే సంతోషంగా స్వీట్ అందించిందని, అది తినగానే

# నవ్య పదానిక


navya padanika

పాఠకులు తమ పదానికలను, నవ్య వీక్లీపై తమ అభిప్రాయాలను ఉత్తరాలతోపాటు, ఈ-మెయిల్ ద్వారా కూడా తెలియజేయవచ్చు. కథలు, నవలలు, వ్యాసాలు మొదలైనవి ఈ-మెయిల్‌లో పంపవద్దని మనవి.

మా ఈ-మెయిల్ అడ్రస్:

**navyaweekly@rediffmail.com**

## పాఠం



స్కూలు బయట రోడ్డు మీద మైకులోంచి ఉత్తేజకరమైన సినిమా పాట వినిపిస్తోంది. క్లాసులో టీచర్ గొంతు చించుకుని ఉద్వేగంతో పాఠం చెబుతూ మధ్యలో ఆపి ఒక విద్యార్థిని లేపి ''సరిగ్గా పాఠం వింటున్నావా?'' అని ప్రశ్నించింది. వెంటనే ఆ విద్యార్థి లేచి ''అంత మంచిపాట వస్తుంటే మీ పాఠం ఎలా వినబడుతుంది సార్!'' అని టపీమని చెప్పి కూచున్నాడు.

(43 పదాలు)

-డి.శ్రీనివాసదీక్షితులు (నరసరావుపేట)

## రారాజు


''లేలేత చిగుళ్లన్నీ తినేశాను. రాజు పండునొదిలేశాను. అడుగో'' అంటూ కోయిల ఎగిరిపోయింది. కొబ్బరి గుండె నీరై పోయింది. పనసకత్తితో నిలువెల్లా పొడిచేసుకుంది. దానిమ్మ పొట్ట పగిలింది. ద్రాక్ష ముఖం నల్లగా మాడ్చుకుంది. అరటికి చర్మం వూడిపోయింది. రారాజు జగమంతా ఏలాడు.

(29 పదాలు)

-సుగుణ (విశాఖపట్నం)



## వాస్తవం



వానొచ్చింది. వరదొచ్చింది... నాయకులొచ్చారు. ఓదార్చి వెళ్లారు. నష్టపరిహారం విడుదలయ్యింది. నాయకులందరూ కొత్త కార్లు కొనుక్కున్నారు.

(12 పదాలు)

## పాపం

వాగ్దానాలను నమ్మి ఓటు ఆయుధాన్ని అమ్ముకుని వాళ్ళు ఓటేసారు. అయిదేళ్ళూ ఆకలిని అనుభవించారు.

( 10 పదాలు)

-లక్ష్మీభారతి రెడ్డి (కువైట్)



తాము స్పృహ కోల్పోయామని తెలిపారు. అయితే ఈ దోపిడికి కారణం ఎవరో అంతుపట్టకుంది. అయినా పట్టు వదలకుండా అన్వేషణ సాగించాడు కాశ్యప్. దోపిడీకి ఉపయోగించిన వ్యాన్‌ను అణువణువు నిశితంగా శోధిస్తే వ్యాన్‌లో ఓ మూల 'ఓవరాన్' టాబ్లెట్ స్ట్రిప్ కనిపించింది. దాన్ని సేకరించి జాగ్రత్త చేశాడు ఎస్.ఐ.

* * *

కాలింగ్ బెల్ మోగగానే పరుగెత్తుకుంటూ వచ్చి కీ హోల్‌లో నుంచి చూసి నమ్మకం కుదిరాక తలుపు తీసిందా యువతి.

అతను లోనికొస్తూనే ఆమెను గాఢంగా హత్తుకున్నాడు. ఆనందంతో అది చాలదన్నట్టు ఆమెను ఎత్తుకుని బెడ్‌రూమ్‌లోకి చేరి ఆమెను బెడ్‌పై కుదేశాడు.

ఆమె పక్కన చేరి ''ఆ డబ్బుని ఎక్కడ దాచావ్'' అంటూ అడిగాడతను.

''ఓ నిమిషం బెడ్ దిగితే చూపిస్తా..'' అంటూ అతను దిగగానే బెడ్ షీట్‌ని లాగింది. పరుపు స్థానంలో నోట్ల కట్టలు పరిచి ఉన్నాయి. వాటిని చూస్తూనే ''వావ్..'' అంటూ ఆమెను మళ్ళీ నోట్ల కట్టలపై పడదోశాడు.

''ఏయ్ జాగ్రత్త ఎక్కడా నోరు జారొద్దు. ఇంకా ఆ ప్రద్యుమ్నగాడికి శిక్ష ఖరారు కాలేదు'' హెచ్చరిస్తోందా పడతి.

ఇంతలో తలుపుపై దడదడా ఎవరో బాదిన చప్పుడు. గబగబా బెడ్ సరిచేసి వెళ్ళి తలుపు తీసిందా యువతి. ఎదురుగా ఎస్. ఐ. కాశ్యప్.

''మిస్టర్ అండ్ మిసెస్ రూప్ కపూర్‌కు స్వాగతం..మీరిద్దరూ కలిసి ఆడిన నాటకానికి ఈనాడు తెరపడనుంది''

''మీరేం మాట్లాడుతున్నారో నాకర్థం కాలేదు'' అన్నారు ఇద్దరూ కోరస్‌గా.

''ఓకే, అర్థమయ్యేలా వివరిస్తాను కాని ఇక్కడ కాదు పోలీస్ స్టేషన్‌లో'' అంటూ ఇద్దరినీ పోలీస్ స్టేషన్ తీసుకెళ్ళాడు ఎస్. ఐ. కాశ్యప్.

* * *

పోలీస్ స్టేషన్‌లో అందరూ సమావేశమయ్యారు. కాశ్యప్ చెప్పేది వినడానికి ఆసక్తిగా అందరూ ఎదురు చూస్తున్నారు.

''ప్రద్యుమ్న ఓ రైటర్. అతను రాసిన కథలతోనే టీ.వీ. సీరియల్స్ చేస్తూ డబ్బు గడించాడు రూప్‌కపూర్. కొంతకాలానికి ఇలా కష్టపడడం విసుగనిపించింది. అతను వ్రాసిన బ్యాంకు దోపిడి కథ బాగోలేదని.. అసలు అలా దోచుకోవడం సాధ్యం కాదని రెచ్చగొట్టాడు. దాంతో ఆవేశంతో ఊగిపోతున్న ప్రద్యుమ్నకు అతని అభిమాని ప్రవల్లిక మాటలు మరింత స్ఫూర్తినిచ్చాయి.

వెనకా ముందు చూడకుండా రంగంలో దిగాడు, మొదటి అంకం ప్రద్యుమ్న అనుకున్నట్లే జరిగింది. రెండో అంకం అతను ఊహించనిది. దొంగ దోపిడీ కాస్త నిజం దోపిడీగా మారి కళ్ళు తేలేసాడు. అయితే ఈ రెండో అంకానికి సూత్రధారులు ఇద్దరు..'' అతని మాట పూర్తి కాకుండానే ''ఎవరూ.. ఎవరై వుంటారు?''అన్నారందరూ.

''చెప్తా... ఒకరు రూప్‌కపూర్, ఇంకా అతని భార్య ప్లస్ ప్రద్యుమ్న అభిమాని ప్రవల్లిక..'' సూది మొన కిందపడ్డా వినిపించేటంత నిశ్శబ్దం ఆవరించింది అక్కడ.

''నాకేం తెలియదు..'' గట్టిగా అరిచింది ప్రవల్లిక.

''వ్యాన్‌లో నువ్వు వాడే టాబ్లెట్ స్ట్రిప్ దొరికింది. దాంతో డొంకంతా కదిలింది. దాన్ని అమ్మిన మెడికల్ షాప్ ఓనర్ ఇక్కడే వున్నాడు'' అనేసరికి మారుమాట్లాడలేదు ప్రవల్లిక. ఇద్దర్నీ అరెస్ట్ చేశారు. ఊహించని పరిణామానికి ప్రద్యుమ్నతో సహా అక్కడున్న అందరూ విస్తుపోయారు.

ప్రద్యుమ్న జీవితాన ప్రహేళికగా మిగిలిపోయింది ప్రవల్లిక.

★